# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



**పైలెట్ ప్రాజెక్టుగా కంది మండలం చేర్యాల గ్రామం**
**ఇండ్లను 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించాలి : జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**
**చేర్యాలలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని, మోడల్ ఇందిరమ్మ ఇల్లు పరిశీలించిన కలెక్టర్**

**సంగారెడ్డి, మార్చి 12 ( సిరి న్యూస్ )**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. బుధవారం కంది మండలం చేర్యాలలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పరిశీలించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వేగంగా సాగుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. కంది మండ లం లో పైలెట్ ప్రాజెక్టుగా చేర్యాల గ్రామాన్ని ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక కావడంతో జిల్లా స్థాయి అధికారుల నిఘా ఉంచి పనులు వేగవంతంగా జరిగేలా చూస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో 65 ఇళ్ళు మంజూరు చేయగా 12 ఇళ్ళు బెస్మిట్స్ స్థాయిలో ఉన్నట్లు ప్రస్తుతం మూడు ఇండ్లు నిర్మాణ స్థాయిలో ఉన్నట్లు అధికారుల బృందం వీటిని పరిశీలించింది. ఈ సందర్భంగా కలెక్టర్ తనిఖీ చేసి పనుల నాణ్యత, నియమ నిబంధనలు పాటించాలని అన్నారు.ఇల్లు పూర్తిగా లేని అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు ప్రభుత్వం ఇండ్లు నిర్మించి అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి ఇండ్లను 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించాలని కలెక్టర్ తెలిపారు.

### మోడల్ హౌస్ ను పరిశీలించిన కలెక్టర్ క్రాంతి వల్లూరు..

కంది మండలం కేంద్రం లో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన మోడల్ హౌజ్‌ను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి బుధవారం పరిశీలించారు. మోడల్‌హౌస్ నిర్మాణం పనులు వేగంగా పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. మిగతా ఇండ్ల నిర్మాణం పనులు కూడా వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వం పూర్తిగా ఇండ్లు నిర్మించి ఇస్తుండడంతో పతకం అమలు మరింత వేగంతో అవుతుందన్నారు. ప్రభుత్వ విధానాలు ఇది నిదర్శనం అన్నారు. లబ్ధిదారులు వీటి ప్రయోజనాలను సమర్ధవంతంగావినియోగించుకోవాలన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన పైలెట్ ప్రాజెక్టులో నీటి పారుదల వసతి మౌలిక వసతులు కల్పనతో పాటు ఇంటి పరిసరాలు మంచినీటి సరఫరా మురుగునీటి పాడుదల వ్యవస్థ విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులకు ఇండ్ల పథకంపై అవగాహన కల్పించి వారి ఇండ్ల నిర్మాణం మెరుగుపరిచేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అధికారులు ఇండ్ల నిర్మాణం నాణ్యత పై మరింత దృష్టి సారించాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేయడం లక్ష్యంగా అధికారులు పనిచేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో పిడి హౌసింగ్ చలపతిరావు, ఏఈ మాధవరెడ్డి, తాసిల్దార్ విజయలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

**25% రిబేట్‌పై స్పష్టమైన సమాచారం అందించాలి**
**ఫ్లెక్సీలు, టాంటాం ద్వారా ప్రచారం నిర్వహించాలి**
**ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పన్నుల వసూళ్లు పూర్తి చేయాలి**
**కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**సంగారెడ్డి, మార్చి 12 ( సిరి న్యూస్ )**



సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు బుధవారం మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అధికారులతోకలెక్టర్ మాట్లాడుతూ, స్కీమ్ లేఅవుట్ రెగ్యులరై జేషన్ స్కీం దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో లేఅవుట్ల రెగ్యులరైజేషన్ కోసం ప్రజలు దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో, వాటిని త్వరగా పరిశీలించి తగిన విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నవారికి ఫోన్ కాల్ చేసి రెగ్యులరైజేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని తెలియజేయాలనీ అన్నారు.ఈ నెల 31లోపు పూర్తి ఫీజు చెల్లించిన వారికి 25% రిబేట్ వర్తిస్తుందని స్పష్టమైన సమాచారం అందించాలని తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, టాంటాం ద్వారా ప్రచారం నిర్వహించాలని సూచించారు.ప్రజలకు ప్రయోజనం కలిగేలా వేగంగా సమస్యలు పరిష్కరించి, రెగ్యులరైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలి.ఇంటి పన్ను (హౌస్ టాక్స్) %ఽ% ప్రాపర్టీ టాక్స్ 100% వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆదాయ వనరులను మెరుగుపరిచేందుకు పన్నుల వసూలు అత్యంత కీలకమని తెలిపారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించి, పన్నుల వసూళ్లు పూర్తిగా చేయాలని సూచించారు.ఇంటి పన్ను (హౌస్ టాక్స్) ప్రాపర్టీ టాక్స్ వసూలు చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి పట్టణం, గ్రామంలో 100% పన్ను వసూలు చేయాలనే లక్ష్యంగా పన్ను వసూలు చేయాలనీ తెలిపారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీరాజ్ అధికారి సాయి బాబా, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యా సంస్థలో కెరియర్ టెక్నాలజీ సంస్థ మౌలిక సాకర్యాల కల్పనకు కృషి హర్షనీయం

**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**
**పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆధ్వర్యంలో మౌలిక వసతుల కల్పన**

**సంగారెడ్డి, మార్చి 12 ( సిరి న్యూస్ )**

.ప్రభుత్వ విద్యా సంస్థలలో మౌలిక వసతుల కల్పనకు ప్రైవేటు సంస్థలు భాగస్వాములు కావడం ఆశించదగ్గ విషయమని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం పోతిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో కెరియర్ టెక్నాలజీ సంస్థ సిబ్బంది పాఠశాలలను దత్తత తీసుకొని పాఠశాలలు వివిధ మౌలిక వసతుల కల్పన కార్య క్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల విద్యాసంస్థల రూపురేఖలు మారుతాయి అన్నారు. ప్రభు త్వ పాఠశాలలో చదువుకుని నిరుపేద విద్యార్థుల సంక్షేమం కోసం ప్రైవేట్ సంస్థల యాజమాన్యం సిబ్బంది కృషి చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రైవేట్ సంస్థల తోడ్పాటు అందించడం వల్ల నిరుపేద విద్యార్థులు ఉన్నత విద్య చదువుకునే అవకాశం కలుగుతుందన్నారు. పాఠశాల లో నూతనంగా ఎర్పించిన టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్ ట్యాం కును తాగు నీటి కుళాయిలను కలెక్టర్ పరిశీలించారు. సైన్స్ ల్యాబ్ ను కలెక్టర్ ప్రారంభించారు. రూ 50 లక్షల తో క్లాస్ రూమ్స్ రెన్నోవేషన్ స్పోర్ట్స్ ఐటమ్స్, సైన్స్ మెటీరియల్స్, మౌలిక సదుపా యాల ను కెరియర్ వారియర్ సభ్యులు చేపట్టినట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఇలాంటి సామాజిక కార్యక్రమాలు సంస్థ యజమాన్యం సిబ్బంది చేపట్టడం హర్షించదగ్గ విషయం అన్నా రు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర్లు, కెరి యర్ టెక్నాలజీ సంస్థ నిర్మాణ అధినేత నందా లక్కిరాజు, నిర్మాణ్ ఆర్గనైజేషన్ ప్రతినిధి అనురాధ, పాఠ శాల ఉపాధ్యాయులు, విద్యా ర్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

